క్లుప్తంగా

జీజేఎల్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వేణుగోపాల్



వేణుగోపాల్‌ను సన్మానిస్తున్న సంఘం నాయకులు

రామగిరి (నల్లగొండ): ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల (జీజేఎల్) సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వేణుగోపాల్ నియమితుల య్యారు. ఈ సందర్భంగా ఆయనను బుధ వారం నల్లగొండలో ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు హేమ్లానాయక్, డీఐఈఓ దస్రు నాయక్, ప్రిన్సిపాల్స్ రాకెండ్ కుమార్, సుధారాణి, కోశా ధికారి ధనమ్మ, పద్మ, నుస్రత్ జహాన్‌బేగం, కోటేశ్వరరాజు, లింగారెడ్డి, షీబ, విక్రంబాబు, జ్యోతి, శోభారాణి, సోమశేఖర్ పాల్గొన్నారు.

వీరారెడ్డి మృతికి ఎమ్మెల్యే సంతాపం



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

కేతేపల్లి: మండలకేంద్రానికి చెందిన రిటైర్డ్ హెచ్‌ఎం ముదిరెడ్డి వీరారెడ్డి (77) బుధవారం అనారోగ్యంతో మతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, జితంగి వెంకటనర్సయ్య, అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, గుత్తా మాధవ రెడ్డి, బీరం జాన్‌రెడ్డి, మట్టి సాల్మన్, బయ్య ముత్తయ్య, ఎన్.మంగమ్మ ఉన్నారు.

గంజి రంగమ్మ మృతికి సంతాపం

చిట్యాల: పట్టణానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు సోదరి గంజి రంగమ్మ(81) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. దీంతో ఆమె మృతదేహాన్ని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ వేర్వేరుగా సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల సీపీఎం కార్యద ర్శులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, యం.డి.జహం గీర్, ఆ పార్టీ నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, బొనవెంకులు, జిట్ట సరోజ, అగ్రూకి, మార్కెండేయ పద్మశాలి సంఘం సభ్యులు గంజి వెంకటేశం, మిర్యాల ప్రకాష్, కుకుడాల గోవర్ధన్, జిల్లా సత్తయ్య, జిల్లా మనోహర్ తదితరులున్నారు.

టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వం నమోదు



సభ్యత్వాలు అందజేస్తున్న యూటీఎఫ్ ప్రతినిధులు

నకిరేకల్: నకిరేకల్ ఎమ్మార్సీ కార్యాలయంలో బుధవారం టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు చేపట్టింది. ఈ సందర్భంగా కొత్తగా నకిరేకల్ మండలానికి వచ్చిన ఉపాధ్యాయు లకు సభ్యత్వాలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి, మండలశాఖ అధ్య క్షుడు తాటిపాముల నర్సింహమూర్తి తదితరు లు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు ఇవ్వండి

చండూరు: మండలంలోని కొండాపురం నుం చి గొడ్డటిగూడెం మీదగా శేరిగూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ కోరారు. బుధవారం ఆయన గొడ్డటిగూ డెం వాసులతో కలిసి స్థానికంగా రోడ్డును పరిశీలించి మాట్లాడారు. ఎన్నికల సమయం లో హామీలు ఇచ్చారే కాని అమలు చేయలేద న్నారు. కార్యక్రమంలో గొడ్డటి చక్రవర్తి, గున గంటి యాదయ్య, గొడ్డటి పెంటయ్య, రాజశే ఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ చేశాకే ఎన్నికలకు వెళ్లాలి

మిర్యాలగూడ అర్బన్: మహిళా రిజర్వేషన్ చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలెబోయిన వరల క్ష్మి, ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణం లో ఏర్పాటు చేసిన ఐద్వా మహాసభలో వారు మాట్లాడారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. మహిళా భరోసా రూ.2500 అమలు చేయాలని, బస్సుల సంఖ్య పెంచాలని, డ్వాక్రా గ్రూపులకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకు రాలు గాదె పద్మమ్మ, మాదవి, అరుణ, నాగ మణి, పుల్లమ్మ, ఊర్మిళ, పాదూరి గోవర్ధన, దరావత్ మంగ, సైదమ్మ పాల్గొన్నారు.

కొత్త 'నివాసాలు' నిర్మించేదెప్పుడో!

- శిథిలావస్థలో మునుగోడు పోలీస్ క్వార్టర్స్
- ఎన్నో సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోని భవనాలు
- అద్దె ఇళ్లలో ఉంటున్న సిబ్బంది
- కొత్త భవన సముదాయం మంజూరు చేయాలని వేడుకోలు



శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా ఉన్న క్వార్టర్స్

మునుగోడు: మునుగోడు పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది కోసం నలభై ఎనిమిదేళ్ల క్రితం నిర్మించిన క్వార్టర్స్ నేడు శిథిలావ స్థకు చేరాయి. నిర్మించిన నాటి నుంచి ఇప్పటి వరకు వాటిని ఎలాంటి మర్మమతులు చేయకపోవ డంతో ప్రస్తుతం గదుల పైకప్పులు పెచ్చులూడి పడుతున్నాయి. తలుపులు, కిటికీలు ఊడిపో యాయి. గోడలు కూడా కూలుతున్నాయి. దీంతో ఎనిమిదేళ్ల నుంచి నిరుపయోగంగా ఉండి వాటిల్లో సిబ్బంది నివాముండేందుకు భయపడుతున్నారు. ఫలితంగా సిబ్బందికి గృహాలు కరువయ్యాయి.

విధుల్లో ఇరవై మందికిపైగా సిబ్బంది..

దాదాపు ఇరవై మందికిపైగా సిబ్బంది మునుగోడు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. వీరు నివాసముండేందుకు ఆధునిక హంగులతో క్వార్టర్స్ లేకపోవడంతో బయట అద్దె ఇళ్లలో ఉం టూ విధులు నిర్వహిస్తున్నారు. మరికొంత మంది జిల్లా కేంద్రంలో తమ కుటుంబాలను ఉంచి విధు లకు హాజరవుతున్నారు. సిబ్బంది అంతా ఒకేచోట నివాసముండ లేకపోవడంతో దీంతో అత్యవసర సమయంలో వారందరిని విధులకు రప్పించేందుకు ఉన్నత అధికారులకు ఇబ్బందులు తప్పడం లేదు. స్థానికంగా సరైన క్వార్టర్స్ లేక అద్దె భవనాల్లో ఉం డాల్సి వస్తోందని సిబ్బంది వాపోతున్నారు.

నెరవేరని అధికారుల హామీలు..

పూర్తిగా శిథిలమైన మునుగోడు పోలీస్ క్వార్టర్స్‌లో సిబ్బంది ఉండలేని పరిస్థితి నెలకొన్న విషయం తెలిసిన సంబంధిత ఉన్నత అధికారులు అనేక మార్లు వాటిని పరిశీలించారు. ఆరేళ్లుగా ఒక మారు రాష్ట్ర డీజీపీ, రెండు, మూడుసార్లు జిల్లా ఎస్పీలు, పదిమార్లకుపైగా ఏఎస్పీ, డీఎస్పీలు పరిశీలించి నూతన క్వార్టర్స్ నిర్మాణానికి కృషి చేస్తామని హామీలు ఇచ్చి వెళ్లినా నేటికీ ఆ హామీలు నెరవేర్చ లేదు. పైగా ఉన్న పాత క్వార్టర్స్‌ను కూడా మరమ్మ తులు చేపట్టడం లేదని సిబ్బంది అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పూర్తిగా శిథిలమైన క్వార్టర్స్‌ను కూల్చివేసి నూతన భవనాలు నిర్మించాలని సిబ్బం ది వేడుకుంటున్నారు.

ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



గ్రంథాలయానికి పుస్తకాలు బహూకరిస్తున్న మంత్రి వెంకట్‌రెడ్డి

రామగిరి (నల్లగొండ): విద్యార్థులు, వివిధ ఉద్యో గార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటి సాధ నకు నింతరం కృషిచేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిలుపు నిచ్చారు. నల్లగొండ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి బుధవారం ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా సమకూ ర్చిన గ్రూప్–1, 2, నెట్, రైల్వే ఉద్యోగాలకు సంబం ధించిన పుస్తకాలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బహూకరించి మాట్లాడారు. పుస్తకాలు అందజేసిన మంత్రికి గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.బాలమ్మ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ సీఈఓ ఎం.గోనారెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, అసిస్టెంట్ లైబ్రేరియన్ కట్టా నాగయ్య పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్ తేజస్వినికి మంత్రి అభినందన



తేజస్వినిని అభినందిస్తున్న మంత్రి వెంకట్‌రెడ్డి

ఇటీవల హైదరాబాద్‌లోని నల్లకుంటలో జరిగిన తెలంగాణ అంతర్ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్‌లో పోటీ ల్లో చాంపియన్ షిప్ కైవసం చేసుకున్న నల్లగొండకు చెందిన కందుల తేజస్వినిగౌడ్‌ను బుధవారం తన క్యాంపు కార్యాలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంక ట్‌రెడ్డి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వం గాల అనిల్‌రెడ్డి, పృథ్వీధర్‌రెడ్డి, కోచ్ రఘు, వెంక టరమణ గౌడ్, అభి, వెన్నెల, తనిష్క తదితరులు పాల్గొన్నారు.

జీఓ 18 విడుదలపై హర్షం

నల్లగొండ టౌన్: బీసీల సమగ్ర కులగణన చేప ట్టాలని రాష్ట్ర ప్రభుత్వం జీఓ నంబర్ 18 విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంక్షేమ సం ఘం ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండలోని మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఆ సంఘం నాయకులు నేలపట్ల సత్యనారాయణ, కాసోజు విశ్వనాథం, కంది సూర్య నారాయణ, కేశబోయిన శంకర్, చిక్కుళ్ల రాములు, నకిరేకంటి కాశయ్యగౌడ్, కోటప్ప, భిక్షమయ్య, జెల్లా ఆదినారాయణ, చొల్లేటి రమేష్ పాల్గొన్నారు.

గూడపూర్ వాసికి డాక్టరేట్



ప్రవళ్లిక

నల్లగొండ రూరల్: మును గోడు మండలం గూడపూర్ గ్రామానికి చెందిన దర్శనం ప్రవళ్లికకు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్ట రేట్ లభించింది. తెలం గాణలో చేనేత కార్మికుల సామాజిక, ఆర్థిక స్థితిపై డాక్టర్ కేసీ రత్నకుమారి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను తనకు డాక్ట రేట్ లభించిందని ప్రవళ్లిక పేర్కొంది. ప్రవళ్లిక గిరిజన గురుకుల కళాశాలలో అధ్యాపకురాలిగా పనిచేస్తోంది.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ నరసింహ

మర్రిగూడ: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మర్రిగూడ తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీఓ జి.చిన మునయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని శివన్నగూడ, ఖుదాబాక్షపల్లి, మర్రిగూడ, యరగండ్లపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేం ద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఓ హేమలత, సహకార సంఘాల చైర్మన్లు బాలం నర సింహ, పందుల యాదయ్యగౌడ్, సీఈఓలు శ్రీనివాస్, మనోహర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఫరీదొద్దీన్ మృతి తీరనిలోటు

- మాజీ మంత్రులు మహమూద్ అలీ, జగదీష్‌రెడ్డి



నివాళులర్పిస్తున్న మాజీ మంత్రులు జగదీష్‌రెడ్డి, మహమూద్ అలీ, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

నల్లగొండ టూటౌన్: తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు సయ్యద్ ఫరీదొద్దీన్ మరణం పార్టీకి తీరని లోటని, ప్రజల కోసం, పార్టీ కోసం నిస్వార్థం గా పని చేసిన నాయకుడిని కోల్పోవడం తీవ్ర ఆవే దన కలిగించిందని మాజీ మంత్రులు మహమూద్ అలీ, గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. నల్లగొం డకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఫరీదొద్దీన్ బుధ వారం అనారోగ్యంతో మరణించారు. దీంతో ఆయన పార్థివదేహాన్ని మాజీ మంత్రులు సంద ర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాయం తెలియజే శారు. అనంతరం మునుగోడు రోడ్డులో గల ఖబ్రస్థాన్‌లో నిర్వహించిన అంత్యక్రియలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పార్టీ బలోపేతానికి, ముస్లింల అభ్యున్నతికి నిరంతరం తపించిన నాయకుడు ఫరీదొద్దీన్ అని కొనియాడారు. వీరితోపాటు జెడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లిం గయ్య, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు చాడ కిషన్‌రెడ్డి, నిరంజన్‌వలి, పార్టీ నాయకులు రేగట్టే మల్లిఖార్జున్‌రెడ్డి, మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, సింగం రామ్మోహన్, బోనగిరి దేవేందర్, జమాల్‌ఖాద్రీ, సయ్యద్ జాఫర్ తదితరులు అంత్య క్రియల్లో పాల్గొన్నారు.

విధుల్లో చేరి.. పాఠం బోధించి..

- పాఠశాలలకు కొత్త టీచర్లు వచ్చేశారు..
- ఘన స్వాగతం పలికిన చిన్నారులు



నల్లగొండ రూరల్ : కతాల్‌గూడ స్కూల్‌లో బోధన చేస్తున్న టీచర్ నిమ్మల భవాని

నల్లగొండ రూరల్, నకిరేకల్, చిట్యాల, తిప్పర్తి, కనగల్ , మర్రిగూడ : డీఎస్సీ–24 ద్వారా ఎంపికైన కొత్త ఉపాధ్యా యులు బుధవారం తమకు కేటాయించిన పాఠశాలల్లో విధుల్లో చేరారు. వీరి సర్టిఫికెట్లను ఆయా పాఠశాలల్లో సంబంధిత ఎంఈఓలు పరిశీలన చేసి జాయినింగ్ చేసు కున్నారు. నకిరేకల్ మండలానికి 12 మంది, చిట్యాల కు 15 మంది, తిప్పర్తికి 11 మంది, కనగల్‌కు 11 మంది , మర్రిగూడ మండలానికి పది మంది కొత్త ఉపాధ్యాయు లు వచ్చారు. వీరికి ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఆయా పాఠశాల ల్లో జాయిన్ అయిన వారంతా తొలి రోజు విద్యార్థులకు పాఠం చెప్పి ఆనందం వ్యక్తం చేశారు.



నకిరేకల్ : చందంపల్లి పాఠశాలలో పాఠం బోధిస్తున్న కొత్త ఉపాధ్యాయురాలు భూపతి అనిత

ఉత్తములుగా తీర్చిదిద్దుతా..



మా స్వగ్రామం చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామం. ఇటీవల ప్రకటిం చిన డీఎస్సీ ఫలితాల్లో ఎస్‌జీటీగా ఉద్యోగం వచ్చింది. మా మండలం బోయగుబ్బ గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పోస్టింగ్ రావడం ఆనందంగా ఉంది. విద్యార్థులను ఉత్త మపౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాను.

– గోపగోని శ్రీనివాస్, ఎస్‌జీటీ, బోయగుబ్బ చిట్యాల మండలం

ఇంత త్వరగా పోస్టింగ్ ఇస్తారనుకోలేదు



డీఎస్సీ ఫలితాలు విడుదల చేశాక ఇంత త్వరగా పోస్టిం గ్ ఇస్తారనుకోలేదు. మళ్లీ ఎన్నికల లోపు నియామకా లు చేస్తుండవచ్చని భావించాను. కానీ, సీఎం రే వంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ ని యా మకాలు చేపట్టడంతో నాతో పాటు నా కు టుంబ సభ్యులందరికీ ఎంతో సంతోషంగా ఉంది.

– నిమ్మల భవాని, కతాల్‌గూడెం, నల్లగొండ మండలం

చాలా సంతోషాన్నిచ్చింది



ప్రభుత్వ ఉపాధ్యాయు రాలిగా ఉద్యోగం సాధించి నేడు విధుల్లో జాయిన్ కావడం ఎంతో సంతోషాని న్నిచ్చింది. నా శక్తి మేరకు విద్యార్థుల అభ్యున్నతికి కృషిచేస్తా.. మంచి బోధన అందిస్తా. కొన్నేళ్లుగా ఉపాధ్యాయు రాలిగా రాణించేందుకు కష్టపడి చదివినందుకు ఫలితం దక్కింది.

– కె.శైలజ, కతాల్‌గూడెం పాఠశాల, నల్లగొండ, మండలం

టీచర్ ఉద్యోగం సాధించడం గర్వంగా ఉంది



మాది నకిరేకల్ మండలం బాబాసాహెబ్‌గూడెం. మొదటిసారి డీఎస్సీ–2024 రాసి ఉద్యోగం సాధించాను. మా సొంత మండలం చందంప ల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో పోస్టింగ్ వచ్చింది. మొదటి సారిగా ప్రభుత్వ ఉపాధ్యా యురాలిగా బోధన చేయడం గర్వంగా ఉంది.

– భూపతి అనిత, ఎస్‌జీటీ, యూపీఎస్, చందంపల్లి, నకిరేకల్ మండలం

కల సాకారమైంది



మాది సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్). డీఎస్సీలో టీచర్‌గా ఎన్నికకావడం ఆనందంగా ఉంది. తిప్పర్తి హైస్కూల్‌లో ఎస్‌ఏ మ్యాథ్స్ ఉపాధ్యాయుడిగా జాయిన్ అయ్యాను. నా ఎన్నోఏళ్ల కల సాకారమైంది.

– లింగస్వామి, ఎస్‌ఏ, మ్యాథ్స్, తిప్పర్తి హైస్కూల్

ఆనందంగా ఉంది



మా సొంతూరు అడవిదేవు లపల్లి. నాకు డీఎస్సీ –2024లో ఉపాధ్యాయుడి గా ఎంపికయ్యాను. తిప్పర్తి మండలం దుప్పలపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మొదటి పోస్టింగ్ ఇచ్చారు. చాలా ఆనందంగా ఉంది.

– మధు, ఎస్‌జీటీ, దుప్పలపల్లి పీఎస్, తిప్పర్తి మండలం

అమ్మానాన్నల కష్టార్జితంతో చదివాను



అమ్మానాన్నలు నిత్యం కూలి పనులకు వెళ్లి నన్ను చదివించారు. వారి కష్టా ర్జితమే ఈ రోజు ప్రభుత్వ టీచర్‌గా నిలిపింది. నేను లెంకలపల్లిలో పోస్టింగ్ తీసు కున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తా.

– షేక్ కరీం, ఎస్‌జీటీ, లెంకలపల్లి, మర్రిగూడ మండలం

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి



బీజేపీ సభ్యత్వ నమోదులో పాల్గొన్న గోలి మధుసూదన్‌రెడ్డి తదితరులు

కేతేపల్లి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లోని పేదలకు వివరించాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర బీజేపీ సభ్యత్వ నమోదు ప్రముఖ్ గోలి మధు సూదన్‌రెడ్డి అన్నారు. కేతేపల్లిలో బుధవారం జరిగిన ఆ పార్టీ సభ్యుత్వ నమోదు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఇన్ చార్జ్ గునుగుంట్ల సాయన్న, అనిత, గడ్డం వేణు గోపాల్‌రెడ్డి, సమ్మెట విజయలక్ష్మి, పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి

నాంపల్లి: బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచే యాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహ ర్‌రెడ్డి అన్నారు. నాంపల్లి మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు దాచపల్లి నర్సింహ అధ్యక్షతన జరిగిన పార్టీసభ్యత్వ నమోదు సమీక్షా సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. సభ్యత్వ నమోదులో మండలాన్ని ముందుంచాలన్నారు. సమావేశంలో నాయకులు ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, పోగుల వెంకట్‌రెడ్డి, చిరుమావిళ్ల గిరిబాబు, మట్టిపల్లి శ్రీశైలం, నాంపల్లి సతీష్, బొంత వెంకటయ్య, చల్లమల్ల కాంతారెడ్డి, ఈశ్వర్, శ్రీకాంత్, నర్సిరెడ్డి, కిషన్, మల్లయ్య, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు



పెద్దమ్మ తల్లి సన్నిధిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం తదితరులు



పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తదితరులు

నకిరేకల్: నకిరేకల్ మండలం తాటికల్ గ్రామంలో ముదిరాజ్‌ల ఆరాధ్య దైవం శ్రీపెద్దమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠా వేడుకలు బుధ వారం ఘనంగా జరిగాయి. ఈవేడుకల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లిం గయ్య, బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, టీపీసీసీ నేత దైద రవీందర్‌లు వేర్వేరుగా హాజరై పూజలు నిర్వహించారు. వేడుకల సంద ర్భంగా మాజీ ఎమ్మెల్యే దైద సుందరయ్య ఫౌండే షన్ చైర్మన్ దైద రవీందర్, బీజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగధర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వేంకటేశ్వరరావులు రూ.10,116ల చొప్పున విరాళాలు అందజేశారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితశ్రీనివాస్‌గౌడ్, టీపీసీసీ అధికార ప్రతినధి చెనగాని దయాకర్, ఆలయ స్థల దాత ముచ్చపోతుల జానయ్య, ముదిరాజ్ సంఘ నేతలు కనుక వెంకటనారయణ, నక్క రాంబానేష్, ఆలయ కమిటీ ప్రతినిధులు బం టు రవి, రామలింగయ్య, నాయకులు గాదగోని కొండయ్య, చెనగాని సుధాకర్ పాల్గొన్నారు.

నేడు గీతాయజ్ఞం

నాంపల్లి: మండల కేంద్రంలోని శ్రీఉమానాగలింగే శ్వరస్వామి ఆలయం గురువారం ఉదయం 9గం టలకు శ్రీలక్ష్మీరామకోటి గీతాయజ్ఞం నిర్వహిస్తు న్నామని ఆ లయ చైర్మన్ పెద్దిరెడ్డి అనంతరెడ్డి బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం ఒం టి గంటకు అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.


శ్రీవేణుగోపాలుడి కల్యాణోత్సవాలు ప్రారంభం




పూజల్లో పాల్గొన్న భక్తులు, అర్చకుడు

చిట్యాల: మండలంలోని వట్టిమర్తిలో శ్రీవేణుగోపా లస్వామి ఆలయ వార్షిక, కల్యాణ ఉత్సవాలు బుధ వారం ప్రారంభమయినాయి. ఈ సందర్భంగా ఆల యంలో ధ్వజారోహణం, గణపతి పూజ, స్వస్తి వాచనం, గరుడ ముద్ద వంటి పూజలు నిర్వహిం చారు. ఈ పూజ కార్యక్రమాలను ఆలయ అర్చకుడు అక్కెనపల్లి భీష్మాచారి నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పూజల్లో ఆలయ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● లతీఫ్ ఉల్లాషాఖాద్రి ఉర్సుకు ముస్తాబు



నల్లగొండలో గురువారం నుంచి జరగనున్న సయ్యద్‌షా లతీఫ్ ఉల్లాషాఖాద్రి ఉర్సు సంద ర్భంగా అలంకరించిన దర్గా ముఖ ద్వారం



దర్గా ప్రాంగణంలో వెలసిన దుకాణాలు

అలరించిన అన్నమాచార్య సంకీర్తనలు

రామగిరి (నల్లగొండ): అన్నమాచార్య ప్రచార సమితి ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో అన్నమా చార్య సంకీర్తనల కార్యక్రమం చేపట్టారు. ఈ సంద ర్భంగా రాపోలు రమణమ్మ ఆలపించిన సంకీర్తన లు అలరించాయి. అనంతరం రమణమ్మను నిత్య యోగ సాధకులు సన్మానించారు. కార్యక్రమంలో ఎం.లక్ష్మీనారాయణ, ఎస్.జయప్రకాష్, కె.భిక్షం, ఎం.శ్రీనివాస్, డాక్టర్ ఎం.పురుషోత్తమాచార్యులు, రాపోలు వెంకటేశ్వర్లు, రుత్విక, గురూజీ, యోగా సాధకులు దార వెంకట్, లింగారెడ్డి, యాలాద్రి, వనమా శ్రవణ్ పాల్గొన్నారు.



సంకీర్తనలు ఆలపిస్తున్న రాపోలు రమణమ్మ

నేడు పది ఐకేపీ సెంటర్లు ప్రారంభం

నార్కట్‌పల్లి: మండలంలోని నెమ్మాని, జువ్విగూ డెం, షాపల్లి, నక్కలపల్లి, పల్లెపహాడ్, అమ్మన బోలు, తొండల్‌వాయి, తిరుమలగిరి, మాండ్ర, బి.వెల్లంల గ్రామాల్లో గురువారం పది ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నా మని ఏపీఎం శ్రీదేవి తెలిపారు. వీటిని నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

యాదిరెడ్డి సేవలు మరువలేనివి



యాదిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

మర్రిగూడ: సీపీఐ బలోపేతానికి యాదిరెడ్డి చేసిన సేవలు మరువలేనివని జాతీయ కౌన్సిల్ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం మర్రిగూడ మండలం యరగండ్లపల్లి గ్రామంలో యాదిరెడ్డి దశదిన కర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పేదల సమస్యల పరిష్కారా నికి ఎన్నో పోరాటాలు చేశారన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే ఉజిని యాదగిరిరావు, మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి, చల్లాం పాండురంగారావు, కుర్ర శేఖర్, ఆకుల రఘుమయ్య, కల్లెం యాదిరెడ్డి, ఇస్కి ళ్ల మహేందర్, ఆకుల వెంకట్రాం, రామిడి భూతపి రెడ్డి, మామిళ్ల లక్ష్మయ్య, శిరసవాడ నరసింహ, లిం గారెడ్డి, నరసింహ, హరికృష్ణ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా రహదారిపై గుంత



చీకటిగూడెం గ్రామంలోకి వెళ్లే దారిలో రోడ్డుపై ఏర్పడిన గుంత

కేతేపల్లి: మండలంలోని చీకటిగూడెం వద్ద 65 నం బర్ జాతీయ రహదారి నుంచి గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంత ప్రమాదకరం గా మారింది. ఈగుంతను పూడ్చకపోవడంతో నడిచి వెళ్లేవారు, వాహనదారులు ఇబ్బందులు పడు తున్నారు. చీకటిగూడెం గ్రామస్తులు బస్‌స్టేజీ వద్ద నుంచి అరకిలో మీటర్ దూరంలో ఉన్న గ్రామం లోకి రావాలంటే ఇదే ప్రధాన రహదారి. ఈదారిలో కల్వర్టు గూన పగిలి రెండు అడుగుల మేర రంధ్రం పడి ప్రమాదకరంగా మారింది. ఇక్కడ గుంత ఉం దని తెలియజేసేందుకు కనీసం ఎలాంటి రక్షణ చర్యలు ఏర్పాటు చేయలేదు. ఎలాంటి ప్రమాదం జరగకముందే గుంతను పూడ్చాలని చీకటిగూడెం గ్రామస్తులు కోరుతున్నారు.